రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 319 ఆదివారం 07-12-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


ప్రజాపాలన రెండేళ్లు పూర్తి సందర్భంగా ఉత్సవాలు చేసుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గంలో రూ.23 కోట్ల విలువైన పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్ల విలువైన పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు.

## కేటీఆర్ ఒక్కడు చాలు కేసీఆర్‌ను నాశనం చేయడానికి : రేవంత్ రెడ్డి



- నల్గొండ జిల్లా దేవరకొండలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- ప్రజాపాలన రెండేళ్ల విజయోత్సవాల్లో పాల్గొన్న సీఎం
- దేవరకొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అనంతరం బహిరంగ రంగ సభలో మాట్లాడారు.

**సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం :**

రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి గడీల పాలనను కూల్చారని రేవంత్ అన్నారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ జిల్లా అని, నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ అని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, ఉన్న రేషన్‌కార్డుల్లో పేర్లు చేర్చుకునేందుకు కూడా పదేళ్లపాటు అవకాశం ఉండలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్‌కార్డులు ఇచ్చిందని గుర్తు చేశారు. రేషన్‌కార్డులపై దొడ్డుబియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, పేదల ఆకలి తీరినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని విశ్వసించామని పేర్కొన్నారు.

**కేసీఆర్ రైతులను మోసం చేశారు :**

గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదని సీఎం తెలిపారు. ఇంకా ఏ రాష్ట్రంలో సన్నబియ్యం ఇస్తున్నారో బీజేపీ నేతలు చెప్పాలని కోరారు. యూపీఏ ప్రభుత్వంలో రాష్ట్రంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఊరిలో ఓట్లు అడుగుదామని తాను సవాలు విసిరానని, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం జరిగిన గ్రామంలో మీరు ఓట్లు అడగాలని కేసీఆర్‌కు చెప్పానని గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50 లక్షల

మిగతా 2లో



## ఇండిగోపై కేంద్రం కన్నెర్ర..

### - సీఈఓ తొలగింపు, భారీ జరిమానాకు యోచన..!

- ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను తొలగించాలని కోరే అవకాశం!
- పైలట్ల విశ్రాంతి నిబంధనల అమలులో గందరగోళం
- భారీ జరిమానాతో పాటు విమానాల సంఖ్య తగ్గింపునకు యోచన
- కొత్త నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేసిన ప్రభుత్వం
- సంక్షోభంపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశం

దేశవ్యాప్తంగా విమాన రవాణా వ్యవస్థలో ఏర్పడిన తీవ్ర ఆటంకాల నేపథ్యంలో ప్రయాణికులపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా ఇండిగో భారీ ఎత్తున విమానాలు రద్దు చేయడంతో ఎయిర్ ఫేర్‌లు ఒక్కసారిగా పెరగడంపై వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న పౌర విమానయాన మంత్రిత్వశాఖ, శనివారం అత్యవసర చర్యలు చేపట్టింది. ఈ మేరకు ప్రకటనను విడుదల చేసింది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అధికారులతో సమీక్ష జరిపిన అనంతరం ప్రకటన వెలువడింది. అసాధారణంగా పెరిగిన టికెట్ ధరలను అదుపులో పెట్టేందుకు అన్ని విమానయాన సంస్థలపై తాత్కాలిక ఫేర్ క్యాప్‌లు విధిస్తూ అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత సంక్షోభ పరిస్థితిని దుర్వినియోగం చేస్తూ కొన్ని ఎయిర్‌లైన్స్ అధిక ధరలు వసూలు చేస్తున్నాయని వచ్చిన అనేక ఫిర్యాదులపై మంత్రిత్వశాఖ తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో నియంత్రణను తీసుకువచ్చే లక్ష్యంతో ప్రయాణికుల కోసం న్యాయమైన, తగిన టికెట్ ధరలు ఉండేలా కొత్త ఫేర్ పరిమితులు అమల్లోకి తీసుకువచ్చింది. అన్ని ఎయిర్‌లైన్స్ ఇప్పుడు ఈ ఫేర్ కాప్‌లను తప్పనిసరిగా పాటించాల్సిందేనని, ఎవరైనా విమానయాన సంస్థ ఈ నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రిత్వశాఖ

మిగతా 2లో

## సుప్రీంకోర్టును సాధారణ పౌరులకు చేరువ చేస్తా: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్





- సామాన్యుల పిటిషన్లకు ప్రాధాన్యం దక్కేలా ఫోకస్ పెడతానన్న సీజేఐ

**ఢిల్లీ :** సుప్రీంకోర్టు సాధారణ పౌరులకు చెందినది అనే స్పష్టమైన, బలమైన సందేశాన్ని ఇవ్వాలని తాను భావిస్తున్నట్లు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. సామాన్యులు దాఖలు చేసే పిటిషన్లకూ సుప్రీంకోర్టులో తగినంత ప్రాధాన్యత, సమయం లభించి తీరాలన్నారు. సుప్రీంకోర్టులో విచారణ కోసం లిస్ట్ అయ్యే కేసుల జాబితాలో సాధారణ పౌరుల పిటిషన్లు, అప్పీళ్లకూ సముచిత ప్రాధాన్యం దక్కేలా సంస్కరణలు చేయడంపై తాను

మిగతా 2లో

## రాజ్యాంగం ప్రమాదంలో ఉంది- రక్షించే బాధ్యతను అంతా తీసుకోవాలి: రాహుల్ గాంధీ





- పార్లమెంట్ ప్రాంగణంలో బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులు అర్పించిన రాహుల్

**ఢిల్లీ :** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 70వ మహాపరినిర్వాణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, అంబేడ్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు దేశానికి ఇప్పటికీ మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని తెలిపారు.

**ప్రతి పౌరుడి బాధ్యత!**

"అంబేడ్కర్ జీ ఒక మహానుభావుడు. ఆయన చూపించిన మార్గమే ఈ దేశాన్ని ముందుకు

మిగతా 2లో




2లో

## హైదరాబాద్‌లో హారన్ మోతకు చెక్.. ముంబై ఫార్ములాతో కొత్త రూల్?


- హైదరాబాద్‌లో ప్రమాదకరంగా పెరుగుతున్న హారన్ల శబ్ద కాలుష్యం
- సిగ్నళ్ల వద్ద అనవసర హారన్లతో ఇబ్బందులు పడుతున్న నగరవాసులు
- ముంబైలో సక్సెస్ అయిన 'హాంక్ మోర్.. వెయిట్ మోర్' విధానం
- హారన్ శబ్దం పెరిగితే ఆటోమేటిక్‌గా పెరిగే రెడ్ సిగ్నల్ సమయం
- హైదరాబాద్‌లోనూ ఈ విధానం అమలు చేయాలని పెరుగుతున్న డిమాండ్

## చరిత్రలో ఎన్నడూ రీతిలో హైదరాబాద్‌లో 'ఆపరేషన్ కవచ్': సజ్జనార్

- ఆపరేషన్ కవచ్ పేరుతో నాకాబందీ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెల్లడి
- రాత్రి 10 గంటల నుంచి నాకాబందీ నిర్వహిస్తున్నామన్న సజ్జనార్
- 5,000 మంది పోలీసు సిబ్బందితో ఏకకాలంలో 150 కీలక ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు



2లో



2లో

## అందుకే ఇలాంటి పరిస్థితులు: ఇండిగో సంక్షోభంపై కేటీఆర్

- పైలట్లను దోపిడీ చేయవద్దని కేంద్ర ప్రభుత్వం గత ఏడాది చెప్పిందన్న కేటీఆర్
- విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోలేదని విమర్శ
- ఇండిగో వెనక్కి తగ్గలేదు కానీ కేంద్రం తన ఆదేశాలను ఉపసంహరించుకుందని విమర్శ

## భారత్, రష్యాది ప్రపంచంలోనే అత్యంత స్థిరమైన, దృఢమైన బంధం : జైశంకర్

- భారత్ - రష్యా అనుబంధంపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు



2లో

## పోగొట్టుకున్న మొబైల్ ను రికవరీ చేసిన పెద్ద వంగర ఎస్సై ప్రమోద్



తొలి సమయం పెద్ద వంగర డిసెంబర్ 601.10.2025 రోజున పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఈరోజు 06.12.2025 న బాధితునికి ఇవ్వడం జరిగింది.

ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే, మీ సేవలో మొబైల్ మిస్సింగ్ అని దరఖాస్తు చేసుకొని పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు చేసుకున్నట్లయిత సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఆ మొబైల్ కు సంబంధించిన వివరాలు ఎంటర్ చేసి దానిని ట్రేస్ అవుట్ చేస్తాము తెలిపారు విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు

## ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళి.



తొలి సమయం శ్రీరంగాపూర్ డిసెంబర్ 6 ఈరోజు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మండల ఎస్సీ పెడరేషన్ ఆధ్వర్యంలో.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థులను ఆహ్వానించడంలి జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను స్మరిస్తూ. రెండు నిమిషాలు మౌనం పాటించి, కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థులు, మరియు ఎస్సీ పెడరేషన్ సభ్యులు వార్డ్ మెంబర్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ నగర్ గ్రామపంచాయతీ 3వ వార్డు సిపిఎం అభ్యర్థి కొమరం సరోజ ఏకగ్రీవ ఎన్నిక .



తొలి సమయం, ఇల్లందుడిసెంబర్, 06. ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామ పంచాయతి 3వ వార్డు అభ్యర్థి గా పార్టీ సీనియర్ సభ్యులు కొమరం ముత్యాలు సతీమణి కొమరం సరోజ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా, మండల నాయకత్వం సరోజ ఎన్నిక ఏకగ్రీవం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎన్నికకు సహకరించిన వారికీ కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది.ఏకగ్రీవంగా ఎన్నిక అయినా కొమరం సరోజ కు అభినందలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, శాఖ కార్యదర్శి మాదారపు వెంకటేశ్వర్లు,వజ్జా సురేష్, ఎండీ అబ్బాస్, శీలం వెంకయ్య, పెంటే దర్గయ్య, మాణిక్యమ్మలు అభినందనలు తెలియ చేసారు.

## రాజ్యాంగం వల్లే సమాజంలో మౌలిక మార్పులు

### సి.పి.ఐ. నియోజకవర్గ కార్యదర్శి రమేష్.



తొలి సమయం, వనపర్తిడిసెంబర్, 06.రాజ్యాంగం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులు అవకాశాల వల్లే దేశంలోని పేద ప్రజల జీవితాల్లో మౌలిక మార్పులు వస్తున్నాయని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్ అన్నారు. వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ 69వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసమానతలు,అస్పృర్శత కుల మతాల తారతమ్యం లేని సమాజం అంబేద్కర్ ఆశయం. ఆ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.రాజ్యాంగం అన్ని వర్గాలకు సమానం గా అవకాశాలు,హక్కులు కల్పించారన్నారు.హక్కులు అవకాశాలను ప్రజలు ఉపయోగించుకొని ఎదగాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కళావతమ్మ,శ్రీరామ్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, సిపిఐ పట్టణ సహయ కార్యదర్శి గోపాలకృష్ణ,సురేష్, భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష,శ్రీదేవి,జ్యోతి,సుప్రియ, కాంతమ్మ, పానగల్ మండల కార్యదర్శి డంగు కురుమయ్య,మాజీ సహాయ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి.

### మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో.



తొలి సమయం, ఇల్లందుడిసెంబర్, 06.భారత రాజ్యంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించిన ఇల్లందు బిఆర్ఎస్ శ్రేణులు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ భారత రాజ్యంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ ఏర్పాటుకు ఆర్టికల్ త్రీ ద్వారా సానుకూలత ఏర్పరచిన మాను భావులు బిఆర్ అంబేద్కర్ అని వారిని ప్రతీ భారతీయుడు గర్వంగా చెప్పుకునే నాయకుడని ప్రపంచ మేధావిగా పేరు పొందినప్పటికీ అప్పటి కాంగ్రెస్ మాత్రం అతడిని పక్కన పెట్టి ఎన్నికలలో ఓడించి కక్ష తీర్చుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి. బి జి.కె.ఎస్. డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్,పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావు సింగ్, మండల ఉపాధ్యక్షులు దేరంగుల పోశం, ఉపేందర్, వీరస్వామి, లలిత్ కుమార్ పాసి, మండల పరికపల్లి రవి గౌడ్ , సుందరగిరి శ్రీను, తుంగ మహేష్, ఇమ్రాన్ పాషా సర్దార్, గౌస్మియా, సర్దార్, శ్రీకాంత్, శివ, పట్టణ నాయకురాలు మదా బి, బి.ఎస్ ఆర్, శ్రీకాంత్, హరికృష్ణ , గోల్డ్ ఇమ్రాన్, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# పానుగంటి.చెన్నయ్య సేవాతత్పరుడు.







తొలి సమయం, వనపర్తి డిసెంబర్ 06పోలీస్ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేసిన సంస్కర్త.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు గౌరవ నిరంజన్ రెడ్డి పోలీస్ అధికారి పానుగంటి.చెన్నయ్య(బుద్ధారం)అంబేద్కర్ విజ్ఞాన సేవా సంస్థ ఆధ్వర్యంలోజరిగిన సంస్మరణ సభలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఒక కుగ్రామం బుద్ధారం దళిత కుటుంబములో పుట్టి పోలీస్ కానిస్టేబుల్ గా జీవితం ప్రారంభించి సేవా గుణం అలవర్చుకొని సమాజములో కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకున్న చెన్నయ్య ధన్యజీవి అని కొనియాడారు. పోలీస్ కానిస్టేబుల్ హక్కులకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి పోలీస్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి సంస్కరణలు సాధించారని అదేవిధంగా గ్రామములో యువజన సంఘాలు ఏర్పాటు చేసి యువతలో చైతన్యం తెచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడినారని అన్నారు. సమాజానికి చెన్నయ్య స్ఫూర్తి అని అన్నారు.

# తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్కు సాదర ఆహ్వానం





తొలి సమయం, వనపర్తి డిసెంబర్ 06 ఒడిశా సీఎం ను కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేసిన మంత్రి వాకిటి శ్రీహరి హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న.. తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్కు హాజరవ్వాలని.. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి ని ప్రత్యేకంగా ఆహ్వానించారు రాష్ట్ర క్రీడా, పశు సంవర్ధక,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. భువనేశ్వర్ లో ఈ రోజు సచివాలయం లో సీఎం మోహన్ చరణ్ మాఝి ని మంత్రి శ్రీహరి కలిశారు. మంత్రి శ్రీహరి ని సాదరంగ ఆహ్వానించి షాలువాతో సత్కరించారు ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝి గారు..ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం.. ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను ఒడిశా ముఖ్యమంత్రి కి అందజేశారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్యే లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని మంత్రి వాకిటి శ్రీహరి గారు వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, భవిష్యత్తు లో అనుసరించే ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ను రూపొందించినట్లు మంత్రి వివరించారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు.. వివిధ రంగాల నిపుణుల ఆలోచనల మేరకు తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్ను గ్లోబల్ సమ్మిట్లో ఆవిష్కరించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝి గారికి వివరించారు.ఈ సందర్భంగా ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కి ఆహ్వానించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కి ,స్వయంగా ఒడిశా కి వచ్చి తనకు ఆహ్వానపత్రాన్ని అందచేసిన మంత్రి శ్రీహరి కి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఒడిశా ముఖ్యమంత్రి కి జ్ఞాపిక ను అందజేశారు మంత్రి వాకిటి శ్రీహరి

## ఆశ కార్యకర్త పదవికి రాజీనామా చేసి పంచాయతీ బరిలో చాతకొండ సర్పంచ్ అభ్యర్థిగా వజ్జా ఈశ్వరి



**తొలిసమయం, కొత్తగూడెం, డిసెంబర్ 06 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం, చాతకొండ గ్రామానికి చెందిన వజ్జా ఈశ్వరి ఆశ కార్యకర్త ఉద్యోగానికి రాజీనామా చేసి సర్పంచ్ బరిలో నిలిచింది. ఉమ్మడి చాతకొండ పంచాయతీ మొట్టమొదటి సర్పంచ్ గా పనిచేసిన స్వర్గీయ మాజీ సర్పంచ్ వజ్జా సీతారాములు భార్య గా అందరికి సుపరిచితురాలైన వజ్జా ఈశ్వరి భర్త బాటలో ప్రజా సేవ చేసేందుకు పంచాయతీ బరిలో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఆశా కార్యకర్తగా ఉంటూ ఎంతో మందికి సేవలందించానని, కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఆశీస్సులతో సిపిఐ పార్టీ బలపరిచిన తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజలకు మరిన్ని సేవలందిస్తానని, గ్రామ పంచాయతీలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడమే కాక అందరికి అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు

## సావిత్రి లాంటి నటీమణులు ఇప్పుడెక్కడున్నారు?.. మాజీ ఉపరాష్ట్రపతి ఆసక్తికర వ్యాఖ్యలు

**మహానటి సావిత్రి 90వ జయంతి వేడుకల్లో పాల్గొన్న వెంకయ్యనాయుడు**

**ప్రపంచంలోనే సినిమా అత్యంత చౌకైన వినోదం అని వ్యాఖ్య**

**నేటి సినిమాల్లో కుటుంబ విలువలు, కథానాయికల ప్రాధాన్యం తగ్గిపోయిందన్న ఆవేదన**

వినోదంతో పాటు సందేశం ఇచ్చే చిత్రాలు తీయాలని దర్శక-నిర్మాతలకు పిలుపు ప్రపంచంలోనే అత్యంత చౌకైన వినోదం సినిమా అని, 'మంచి' కథతో చిత్రం తీస్తే తనతో సహా ప్రేక్షకులందరూ ఆదరిస్తారని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. మహానటి సావిత్రి 90వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా సావిత్రిని స్మరించుకుంటూ ఆమె నటనను కొనియాడారు. "కంటితో కోటి భావాలు, నవరసాలు పలికించగల గొప్ప నటి సావిత్రి. ప్రస్తుతం అలాంటి నటీమణులు లేరని చెప్పడానికి నాకు ఎలాంటి సంకోచం లేదు" అని ఆయన పేర్కొన్నారు. నేటి సినిమాల్లో కథానాయికల ప్రాధాన్యం తగ్గిపోతోందని, కుటుంబ విలువలతో కూడిన చిత్రాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "అప్పటి సినిమాల్లో హీరోహీరోయిన్లు ఒకరినొకరు తాకకుండానే శృంగారాన్ని పండించేవారు. ఇప్పుడు తాకినా, గోకినా ఏమీ జరగడం లేదు. అంత తేడా వచ్చేసింది" అంటూ చురక అంటించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ట్రైనీ కలెక్టర్



సుజాతనగర్ తొలి సమయం డిసెంబర్ 6 ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రైని కలెక్టర్ గౌరవనీయులైన శ్రీ సౌరబ్ శర్మా గారు పి ఏ సి ఎస్ కొత్తగూడెం అధ్వర్యంలో నిర్వహించబడుతున్న సుజాతనగర్ ధాన్యం కొనుగొలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖి చేసినారు ఈ సందర్భంగా సుజాతనగర్ ధాన్యం కొనుగొలు కేంద్రం లో ధాన్యం ఆరబేట్టుకొన్న రైతులతో మాట్లాడి రైతుల సమస్యలను అడిగితెలుసుకొన్నారు ఈ కార్యక్రమం లొ సుజాతనగర్ మండల ఎమ్మార్వో కృష్ణ, ఎం ఏ ఓ నర్మధ, ఏ ఈ ఓ ప్రనుషా మరియు సిబ్బంది రైతులు పాల్గోన్నారు.

## వనపర్తి కాంగ్రెస్ ప్రచారంలో "పగిడాల" ప్రజా డాక్టర్ ప్రచారానికి ప్రజల నీరాజనం.





తొలి సమయం, వనపర్తి డిసెంబర్ 06 వనపర్తి నియోజకవర్గం లో గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా కొల్లాపూర్, వనపర్తి నియోజకవర్గాల లో బలమైన బీసీ నాయకుడు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి ప్రచారానికి ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. నియోజకవర్గంలోని పెద్దమందడి మండలం మణిగిల్ల ,జగత్ పల్లి, పెద్దమందడి మండలాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజల మనిషి ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి తో పాటు వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ప్రచారంలో అలుపెరుగని శక్తిని యుక్తిని నిరూపిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఈ నియోజకవర్గంలో బీసీ నాయకుడుగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా గతంలో కౌన్సిలర్గా మున్సిపల్ వైస్ చైర్మన్ గా మార్కెట్ కమిటీ చైర్మన్ గా వివిధ హోదాలో పనిచేసిన ఆయన పట్ల ప్రజలలో విశ్వాసం నమ్మకంతో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపించుకుంటామని ఆ గ్రామాల ప్రజలు హామీ ఇస్తున్నారు. ఆయనతోపాటు నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బిసి ముదిరాజ్ ముద్దుబిడ్డ ప్రజా డాక్టర్ పగడాల శ్రీనివాసరెడ్డి ఇప్పటికే గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటు ఎన్నికల్లో రెండు నియోజకవర్గాలలో ఆయన పాత్ర గత ఎన్నికల్లో ఎమ్మెల్యేల గెలుపు కోసం పార్లమెంటు సభ్యుడు మల్లురవి గెలుపు కోసం ఆయన చేసిన కృషి అంతా ఇంత కాదు. ఇప్పటికే ఆయన ప్రజా డాక్టర్ గా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఆపదలో ఉన్న ప్రజలను ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడంలో ఆయన సక్సెస్ అయ్యారు. మచ్చలేని బీసీ నాయకుడుగా కొల్లాపూర్ వనపర్తి నియోజకవర్గం వర్గాలలో ఆయనకు పెట్టని పేరు ఉంది. డాక్టర్ వృత్తిగా కొనసాగుతూ డబ్బులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజా సమస్యల కోసం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న బీసీ నాయకులలో డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి కి మాత్రమే దక్కుతుందని ప్రజలు అంటున్నారు. బీసీలు ఇప్పటికైనా జాగ్రత్త కావాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎస్సీ, ఎస్టీ మైనార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత బాధ్యత ఎంతైనా ఉందని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన ప్రచారంలో ప్రజలు ఆయనకు స్వాగతం పలుకుతూ గ్రామ సర్పంచుల గెలుపు కోసం కృషి చేస్తామని వివిధ గ్రామాల ప్రజలు ఆయనకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు మహిళలు రైతులు యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

## నాకు న్యాయం చేయండి... ప్రధాని మోదీకి పాకిస్థాన్ మహిళ విన్నపం

**భర్త తనను కరాచీలో వదిలేసి రెండో పెళ్లికి సిద్ధమయ్యాడని పాక్ మహిళ ఆరోపణ**

**న్యాయం చేయాలంటూ ప్రధాని నరేంద్ర మోదీకి వీడియో ద్వారా విజ్ఞప్తి**

**వీసా సమస్య ఉందని చెప్పి అత్తారి బార్డర్‌లో వదిలేశాడని ఆవేదన**

**భర్తను పాకిస్థాన్‌కు బహిష్కరించాలని మధ్యవర్తిత్వ కేంద్రం సిఫార్సు**

తన భర్త తనను పాకిస్థాన్‌లో వదిలేసి, రహస్యంగా ఢిల్లీలో మరో పెళ్లికి సిద్ధమవుతున్నాడని ఓ పాకిస్థానీ మహిళ ఆరోపించారు. తనకు న్యాయం చేయాలంటూ ఆమె ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వీడియో ద్వారా విజ్ఞప్తి చేశారు. కరాచీకి చెందిన నికితా నాగ్‌దేవ్ అనే మహిళ, తన భర్త విక్రమ్ నాగ్‌దేవ్‌పై ఈ తీవ్ర ఆరోపణలు చేశారు.నికితా కథనం ప్రకారం, ఇండోర్‌లో దీర్ఘకాలిక వీసాపై నివసిస్తున్న పాకిస్థాన్ మూలాలున్న విక్రమ్ నాగ్‌దేవ్‌తో ఆమెకు 2020 జనవరి 26న కరాచీలో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం జరిగింది. పెళ్లైన నెల తర్వాత, ఫిబ్రవరి 26న ఆమెను భారత్‌కు తీసుకొచ్చారు. అయితే, కొన్ని నెలలకే 'వీసాలో సాంకేతిక సమస్య' ఉందని చెప్పి, 2020 జూలై 9న అటారీ సరిహద్దు వద్ద తనను బలవంతంగా పాకిస్థాన్‌కు పంపించేశాడని ఆమె ఆరోపించారు. అప్పటి నుంచి తనను తిరిగి భారత్‌కు పిలిపించుకోవడానికి విక్రమ్ నిరాకరిస్తున్నాడని ఆమె వాపోయారు.పెళ్లై అత్తారింటికి వచ్చిన కొద్ది రోజులకే వారి ప్రవర్తనలో మార్పు వచ్చిందని నికిత తెలిపారు. తన భర్తకు తన బంధువుల్లో ఒకరితో వివాహేతర సంబంధం ఉందని తెలిసిందని, ఈ విషయం మామగారికి చెబితే, 'అబ్బాయిలకు ఇలాంటివి సహజం, ఏమీ చేయలేం' అని అన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు

# మీడియాలో లో వస్తున్న కదనాల పరిశీలిస్తూ.. రాష్ట్ర ఎన్నికల కమీషన్ సూచనలు గమనించాలి

**గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు మధుకర్ బాబు కూచిపూడి**



**తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 5:** గ్రామపంచాయతీ ఎన్నికలు - 2025, సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) నీ శనివారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మధుకర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు ప్రసారమయ్యే, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలలో ఎన్నికలకు సంబంధించి వస్తున్న వార్త కథనాలను శ్రద్ధగా పరిశీలించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం గమనిస్తూ ఉండాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ కు తెలియజేశారు.ఆయన వెంట కార్యాలయ సిబ్బంది కాల్వ రాము, కృష్ణ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి







**ప్రతి జిల్లాకు ఒక పెరిక కుల ఆత్మగౌరవ భవనం**

**వరంగల్, హనుమకొండ జిల్లాల పెరిక కుల సంఘం ఎన్నిక**

**వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులుగా అచ్చ వినోద్ కుమార్, చింతం యాదగిరి**

**వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా బొలుగొడ్డు శ్రీనివాస్**

**హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సాయిని నరేందర్, అంకతి సాంబయ్య**

**ముఖ్య సలహాదారుగా దిడ్డి నరేందర్**

తొలి సమయం వరంగల్ డిసెంబర్ 5:సకల సామాజిక రంగాల్లో పెరిక కులస్తులు అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ పెరిక కుల రాష్ట్ర కమిటి కృషి చేస్తుందని, ప్రభుత్వ పెద్దల సహకారం తీసుకొని ప్రతి జిల్లాకు ఒక పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మించి అందులో విద్యార్థుల కోసం వసతి గృహాలను నిర్మించి పెరిక కుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రం పెరిక వాడ ప్రతాపరుద్ర ఫంక్షన్ హాల్ లో దిడ్డి నరేందర్ అధ్యక్షతన జరిగిన వరంగల్, హనుమకొండ జిల్లాల పెరిక కమిటి ఎన్నిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐక్యత ద్వారనే ఏదైనా సాధించవచ్చని, రాష్ట్ర కమిటి చొరవతో పెరిక కుల ప్రజలను విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. రాజకీయ రంగంలో బి.సి వాటా కోసం జరిగే పోరాటంలో పెరిక కులస్తులను ముందుంచుతామని రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ అన్నారు.

**పెరిక కుల వరంగల్ జిల్లా కమిటి**

వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం ముఖ్య సలహాదారుగా దిడ్డి నరేందర్, అధ్యక్షుడుగా అచ్చ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చింతం యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా బొలుగొడ్డు శ్రీనివాస్, కోశాధికారిగా బేరె శంకర్, ఉపాధ్యక్షులుగా బేరి శరత్, బిళ్ళ కిషోర్, అక్కల రమేష్, ప్రచార కార్యదర్శిగా పోతరాజు రాజేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా నంద్రె అమర్, సంయుక్త కార్యదర్శిగా బొలుగొడ్డు ప్రభాకర్, న్యాయ సలహాదారుగా బరుపటి రవిరాజు, మీడియా ప్రతినిధిగా ముద్దసాని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సుంచు జగదీష్, కానుగంటి రాజు, బేర కిషన్, బిల్లా రమేష్, గౌరవ సలహాదారుగా సుంచు కట్టమల్లులను ఎన్నుకున్నారు.

**పెరిక కుల హనుమకొండ జిల్లా కమిటి**

హనుమకొండ జిల్లా పెరిక ´ంఘం అధ్యక్షులుగా న్యాయవాది, సామాజిక ఉద్యమకారులు సాయిని నరేందర్, ప్రధాన కార్యదర్శిగా గూడూరు మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులుగా బోల్ల వీరప్రతాప్, ఉపాధ్యక్షులుగా వనపర్తి రాజన్న, కెత్తె రవి, కార్యనిర్వాహక కార్యదర్శిగా అచ్చ పరమేశ్వర్, కోశాధికారిగా పూజారి జితేందర్, ప్రచార కార్యదర్శిగా ఆడిటర్ పూజారి సత్యనారాయణ, కార్యదర్శులుగా సంగని సాంబయ్య, ఆక జగదీష్, ప్రచార కార్యదర్శిగా అప్పని వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన రెండు జిల్లాల కమిటీ నాయకులకు ప్రొఫెసర్ వడ్డే రవీందర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు చింతం లక్ష్మీనారాయణ, డాక్టర్ సంగని మల్లేశ్వర్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి ముత్తయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కర్సు ప్రభాకర్ వర్మ, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు ధనేకుల కృష్ణ, ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి రంగారావు, కర్రె సురేందర్, అసోసియేట్ అధ్యక్షులు సంగని హరికిషన్, కోట మల్లికార్జున్, ఆర్థిక కార్యదర్శి బోడకుంటి సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బుయ్యాని శివకుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పని సతీష్, ములుగు జిల్లా అధ్యక్షులు పల్నాటి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకు చిడెం మోహన్ రావు, దిడ్డి మోహన్ రావు, గంప నాగరాజు, నట్టే మోహన్ రావు, కానుగంటి శ్రీనివాస్, అప్పని మాధవరావు, చింతం రమేష్, మీశెట్టి రాజేశ్వర్ రావు తదితరులు అభినందనలు తెలిపారు.

# వికలాంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ వీరయ్యకు ఆత్మీయ సన్మానం



**తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 5:** పెరిక కులస్తులు ఐక్యంగా ఉంటే అభివృద్ధి సులభమని, ఆ దిశగా తెలంగాణ పెరిక కుల పెద్దలు ఆలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. కాకతీయ యూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమానికి హాజరైన వీరయ్యను కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విభాగాధిపతి సంగని మల్లేశ్వర్ తన ఇంటి వద్ద గురువారం ఏర్పాటు చేసిన మర్యాదపూర్వక సమావేశంలో పెరిక కుల పెద్దలతో ఆయన మాట్లాడారు. సేవే ప్రధాన లక్ష్యంగా వికలాంగుల సంక్షేమం కోసం ఎన్నో జి ఓ లను తీసుకొచ్చి, ఎంతో మందికి మేలు చేస్తున్నానని, పెరిక కులస్తులకు కార్పొరేషన్ సాధనలో కూడా నా వంతుగా కృషి చేశానని, రాజకీయంగా ఎంతో చైతన్యం చెందిన పెరిక కులస్తులు ఐక్యంగా కొనసాగితే నా వంతుగా సహకరించి ప్రభుత్వం తరపునుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో తెలంగాణ పెరిక సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి సాయిని నరేందర్, రాష్ట్ర నాయకులు అప్పని సతీష్, చింతం ప్రవీణ్ కుమార్, దిడ్డి ధనలక్ష్మి, ముడిదే వెంకటేశ్వర్లు, సందేశాని నరేష్, అచ్చె పరమేశ్వర్, బొల్ల వీరప్రసాద్, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, బెడిదే అనిల్, బెడిదే వెంకన్న, దొంగరి శ్రీనివాస్, బోలుగొడ్డు శ్రీనివాస్, సంగని నాగార్జున, శ్రీరామ్ వీరయ్య తదితరులు పాల్గొని వీరయ్యకు శాలువాలు కప్పి సత్కరించారు.

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం 07 డిసెంబర్ 2025

# అంబేద్కర్ కు నివాళ్లు అర్పించిన విశ్రాంత ఉపాధ్యాయ సంఘం..





**తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 5:** అంబేద్కర్ వర్ధంతి ఉత్సవాల సందర్బంగా జిల్లా కేంద్రం కోర్టు సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి విరామ ఉపాధ్యాయ సంఘము ఆధ్వర్యం లో పూల మాల వేసి నివాళ్లు అర్పించారు ఈ సందర్బంగా అసంగం ప్రతినిధి మైసా నాగయ్య మరియు( రెవ ) రిటైర్డ్ ఎంప్లాయ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంక భద్రినారాయణ మాట్లాడుతూ.. ప్రభత్వాలు రిటైర్డ్ ఉపాద్యాయుల పట్ల సమాలోచన చెయ్యాలని కోరుతూ.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటు పడాలని కోరారు ఈ కార్యక్రమం లో సుమారు 20 మంది రిటైర్డ్ టీచర్స్ పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరాధ్య దైవం



### తెలంగాణ - రాష్ట్ర మార్క్ ఫెడ్

### మాజీ డైరెక్టర్ కొత్వాలలి

**తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ డిసెంబర్ 6:** దేశంలోని పేద , బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం అంబేద్కర్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ , డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి లి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు . స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందినవారన్నారు ఎస్సీ , ఎస్టీ , బీసీ మైనారిటీ వర్గాల ప్రజలకు అంబేద్కర్ అనేక రాజ్యాంగ హక్కులు కల్పించారన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు జాలే జానకిరెడ్డి , జెడ్పి మాజీ చైర్మన్ బరపటి వాసుదేవరావు , మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ , మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కరరావు,కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్ , కాపర్తి వెంకటాచారి, వాసుమల్లసుందర్రావు,ఉండేటి శాంతి వర్ధన్ , డిష్ నాగేశ్వరరావు షేక్ చాంద్ పాషా, కటుకూరి శేఖర్ బాబు, బావ్ సింగ్, సాంబయ్య ,రత్నం ,గుర్రం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మాజీ డైరెక్టర్ కొత్వాలలి
దేశంలోని పేద , బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం అంబేద్కర్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ , డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి లి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు . స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందినవారన్నారు ఎస్సీ , ఎస్టీ , బీసీ మైనారిటీ వర్గాల ప్రజలకు అంబేద్కర్ అనేక రాజ్యాంగ హక్కులు కల్పించారన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొత్వాల అన్నారు.
ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు జాలే జానకిరెడ్డి , జెడ్పి మాజీ చైర్మన్ బరపటి వాసుదేవరావు , మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ , మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కరరావు,కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్ , కాపర్తి వెంకటాచారి, వాసుమల్లసుందర్రావు,ఉండేటి శాంతి వర్ధన్ , డిష్ నాగేశ్వరరావు షేక్ చాంద్ పాషా, కటుకూరి శేఖర్ బాబు, బావ్ సింగ్, సాంబయ్య ,రత్నం ,గుర్రం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు లెజెండ్ విద్యార్థి

### అభినందించిన కరస్పాండెంట్ రాజయ్య




**తొలి సమయం కరీంనగర్, డిసెంబర్,06** రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు స్థానిక భగత్ నగర్ లోని లెజెండ్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రేష్ట నందిని ఎంపికయ్యింది. ఈనెల 8 నుండి మూడు రోజులపాటు ఆదిలాబాద్ లో జరగనున్న 36వ సౌత్ జోన్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో ఆమె పాల్గొనున్నది.లెజెండ్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న శ్రేష్ట నందిని రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ రాజయ్య హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో శ్రేష్ట నందినిని అభినందించారు.క్రీడలలో విద్యార్థులు రాణించాలని, క్రీడల ద్వారా శారీరక, మానసిక దారుఢ్యంబలపడుతుందని అన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలలో పాల్గొనేలా వారిని సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

క్రీడలకు సంబంధించి విద్యార్థులకు కావలసినటువంటి వనరులు కల్పించి వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్'లో తప్పుడు వివరాలు.. దేశంలోనే

## ఉత్తరప్రదేశ్‌లో తొలి కేసు నమోదు

ఉత్తరప్రదేశ్ పోలీసులు ఓటరు జాబితా నవీకరణ (ఎస్ఐఆర్) సమయంలో సమర్పించిన ఫారమ్‌లలో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు ఒక కుటుంబంపై మొట్టమొదటిసారిగా కేసు నమోదు చేశారు. రాంపూర్‌కు చెందిన ఒక సూపర్‌వైజర్ ఫిర్యాదు మేరకు, బీఎన్ఎస్ చట్టం, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది. రాంపూర్ నివాసితురాలైన నూర్జహాన్, ఆమె ఇద్దరు కుమారులు అమీర్ ఖాన్, డానిష్ ఖాన్ చాలాకాలంగా దుబాయ్, కువైట్‌లలో నివసిస్తున్నారు.ఓటరు జాబితా నవీకరణ కోసం చేపట్టిన ఫారమ్‌లో నూర్జహాన్ తప్పుడు సమాచారం ఇచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఆమె తన కుమారులు రాంపూర్‌లోనే నివసిస్తున్నట్లు పేర్కొంది. అంతేకాకుండా, ఫోర్జరీ చేసిన సంతకాలు కలిగిన పత్రాలను బూత్ స్థాయి అధికారికి సమర్పించింది.ఎస్ఐఆర్ వివరాలను డిజిటలైజేషన్ చేస్తున్న సమయంలో నూర్జహాన్ ఇచ్చిన సమాచారం తప్పు అని అధికారులు గుర్తించారు. ఆమె తన కుమారుల సంతకాలను ఫోర్జరీ చేసిందని కూడా గ్రహించారు. ఈ నేపథ్యంలో నూర్జహాన్ కుటుంబంపై పోలీసులు కేసు నమోదు చేశారు. 'ఎస్ఐఆర్' ప్రక్రియలో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు కేసు నమోదు కావడం దేశంలోనే ఇది మొదటిసారి.

## పుతిన్ విందులో ఖరీదైన 'గుచ్చి' పుట్టగొడుగులు... కేజీ రూ.40 వేలు...

## ఎందుకంత స్పెషల్?

### రష్యా అధ్యక్షుడు పుతిన్ గౌరవార్థం రాష్ట్రపతి భవన్‌లో విందు

### పూర్తి శాఖాహార మెనూలో ప్రత్యేక ఆకర్షణగా గుచ్చి పుట్టగొడుగులు

### వాణిజ్యపరంగా వీటిని సాగు చేయడం దాదాపు అసాధ్యం

భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, దౌత్యవేత్తలు హాజరయ్యారు. ఈ విందులో వడ్డించిన వంటకాలన్నీ పూర్తి శాఖాహారమైనవే కావడం విశేషం. అయితే, ఈ మెనూలో 'గుచ్చి దూన్ చేతిన్' అనే కశ్మీరీ వంటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనిని అత్యంత ఖరీదైన, అరుదైన 'గుచ్చి' పుట్టగొడుగులతో తయారు చేస్తారు. మార్కెట్‌లో వీటి ధర కేజీకి సుమారు రూ. 35,000 నుంచి రూ. 40,000 వరకు ఉంటుంది.

గుచ్చి పుట్టగొడుగులు చాలా అరుదైనవి. ఇవి కేవలం జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని హిమాలయ పర్వత ప్రాంతాల్లో మాత్రమే పెరుగుతాయి. వీటిని వాణిజ్యపరంగా సాగు చేయడం దాదాపు అసాధ్యం. మంచు కరిగిన తర్వాత వసంతకాలంలో, ప్రత్యేకమైన నేల, ఉష్ణోగ్రత పరిస్థితుల్లో మాత్రమే ఇవి సహజంగా పెరుగుతాయి. ఒక్కోసారి అడవుల్లో కార్చిచ్చుల తర్వాత కూడా ఇవి మొలకెత్తుతాయి.ఈ పుట్టగొడుగులను సేకరించడం కూడా చాలా కష్టమైన పని. స్థానికులు కొండ ప్రాంతాల్లోని కఠినమైన భూభాగంలో వారాలపాటు గాలించి, ఎంతో శ్రమించి వీటిని సేకరిస్తారు. కేవలం కొద్ది వారాలు మాత్రమే లభించడం, డిమాండ్ ఎక్కువగా ఉండటంతో వీటికి అంత ధర పలుకుతుంది. ఒక్కోసారి లభ్యతను బట్టి కేజీ ధర రూ. 50,000 దాటినా ఆశ్చర్యపోనవసరం లేదు.గుచ్చి పుట్టగొడుగులు వాటి ప్రత్యేకమైన ఉమామి రుచి, మాంసాన్ని పోలిన ఆకృతికి ప్రసిద్ధి. అందుకే శాఖాహార వంటకాల్లో వీటికి ప్రత్యేక స్థానం ఉంది. వీటితో గుచ్చి పులావ్, యఖ్ని, రోగన్‌జోష్ వంటి సాంప్రదాయ కశ్మీరీ వంటకాలను కూడా తయారు చేస్తారు. పుతిన్‌కు ఇచ్చిన శాఖాహార విందులో ఈ అరుదైన, రుచికరమైన వంటకాన్ని చేర్చడం ద్వారా భారతీయ వంటకాల వైవిధ్యాన్ని చాటిచెప్పారు.

దిన పత్రిక
తొలి సమయం

ఆదివారం 07 డిసెంబర్ 2025

# రెడ్ సారీలో మరింత అందంగా..!



రెడ్ సారీలో మరింత అందంగా..! సౌత్ ప్రేక్షకులకు పెద్దగా తెలియక పోవచ్చు కానీ నార్త్ ఇండియన్ ప్రేక్షకులకు షామా సికిందర్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. సౌత్ ప్రేక్షకులకు పెద్దగా తెలియక పోవచ్చు కానీ నార్త్ ఇండియన్ ప్రేక్షకులకు షామా సికిందర్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఈమె ఇండస్ట్రీలో కొనసాగుతూ వస్తోంది. 16 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన షామా సికిందర్ ఎన్నో ఎత్తు పల్లాలను చవి చూసింది. అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంది, దారుణమైన ఫ్లాప్స్ ను చవిచూసింది. ముఖ్యంగా ఈమె బుల్లి తెరపై స్టార్‌డంను దక్కించుకుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాన్ని సొంతం చేసుకోవడం ద్వారా ఈమెను చూసి ఎంతో మంది ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. బుల్లి తెర నుంచి వెండి తెరపై ఈమె ప్రయాణం సాగింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా నార్త్ ఇండియా నుంచి సౌత్ ఇండియన్ సినీ ప్రేక్షకుల్లోనూ గుర్తింపు దక్కించుకునే ప్రయత్నాలు చేస్తోంది. రవితేజ హీరోయిన్స్.. ఇది అబ్జర్వ్ చేశారా? షామా సికిందర్ సోషల్ మీడియా ఫాలోయింగ్... ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న షామా సికిందర్ ఎప్పటికప్పుడు తన కొత్త అందమైన ఫోటోలను షేర్ చేయడం జరుగుతూ ఉంటుంది. ఆమె ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి.

# తెల్ల చీరలో సాగరకన్యలా ముదురుభామ



బాలీవుడ్ ఇండస్ట్రీలో అందాల భామలు వయస్సు పైబడిన కూడా గ్లామర్ షోకి ఏ మాత్రం వెనకడుగు వేయరు. ఫ్యామిలీ లైఫ్ లో భర్త నుంచి కావాల్సినంత ఫ్రీడమ్ ఉండటంతో పాటు పార్టీ కల్చర్ లో అదొక భాగంగా చూస్తూ ఉండటం కూడా మోడరన్ డ్రెస్సులు వేయడానికి కారణం అని చెప్పాలి. గ్లామర్ ఇండస్ట్రీలో ఉన్న తర్వాత మనం ఎంత అందంగా కనిపిస్తే కెమెరా స్పాట్ లైట్స్ మన మీద అంత ఎక్కువ పడతాయి అనేది హీరోయిన్స్ కి భాగా తెలుసు. అందుకే ఎక్కడ ఉన్నా కూడా వారికంటూ ప్రత్యేకత కనిపించే విధంగా ఎట్రాక్ట్ చేస్తూ ఉంటారు. ఈ వరుసలో ముదురు భామ శిల్పాశెట్టి కూడా ఉందని చెప్పాలి. ఈ బ్యూటీ రాజ్ కుంద్రాని ప్రేమించి పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత కూడా ఆమె అందంలో ఎలాంటి మార్పు లేదని చెప్పాలి. రెగ్యులర్ గా యోగా ఫిట్ నెస్ వర్క్ అవుట్స్ చేస్తూ ఉండటం వలన శిల్పాశెట్టి అందం మరింత నిగారింపుతో మెరిసిపోతుంది. బాలీవుడ్ లో బెస్ట్ యోగా ట్రైనర్ గా కూడా శిల్పాశెట్టి ఉంది. ఆమె తన యోగా వీడియోల ద్వారా ఎంతో మందికి ఇన్స్పైర్ గా నిలుస్తుంది.

ఇదిలా ఉంటే ఈ మధ్య మరల సినిమాలలో కూడా శిల్పాశెట్టి బిజీ అయ్యిందని చెప్పాలి. ఈ నేపథ్యంలో కాస్తా కలర్ ఫుల్ అండ్ బోల్డ్ గా కనిపించే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగా తాజాగా బెంగుళూరులో ఓ ఈవెంట్ కి శిల్పాశెట్టి వైట్ శారీలో వచ్చింది. ఇక ఈ వైట్ శారీలో అమ్మడు ప్రత్యేకంగా ఫోటోషూట్ లకి ఫోజులు ఇచ్చింది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక ఈ ఫోటోలు చూసిన తర్వాత శిల్పాశెట్టి వయస్సు పెరిగిన అందం మాత్రం తగ్గలేదనే మాట వినిపిస్తుంది. ఈ లేటు వయస్సులో కూడా ఘాటు అందాలని పైన బ్లౌజ్ నుంచి సుతారంగా చూపిస్తూ కవెక్కిస్తుంది. ఈ నేపథ్యంలో ఆమె తన ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసిన హాట్ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి.

ఈ ఫోటోలని ఏకంగా 2.94 లక్షల మంది లైక్ చేయడం విశేషం. అలాగే ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు కూడా ఇంటరెస్టింగ్ కామెంట్స్ చేస్తున్నారు.

# రవితేజ హీరోయిన్స్.. ఇది అబ్జర్వ్ చేశారా?



సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తుంటారు. ఎప్పుడూ బిజీగానే గడుపుతుంటారు. ఒక సినిమా సెట్స్ పై ఉండగానే మరో మూవీ స్టార్ట్ చేస్తుంటారు. ఆ షూటింగ్ జరుగుతున్న టైమ్ లో కొత్త చిత్రాలకు చర్చలు జరుపుతుంటారు. కొంతకాలంగా ఇదే ధోరణిలో ముందుకువెళ్తున్నారు. అయితే రవితేజ.. సరైన హిట్ కోసం ఎప్పటి నుంచో వెయిట్ చేస్తున్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నా.. విజయం అందుకోలేకపోతున్నారు. రీసెంట్ గా మాస్ జాతర మూవీతో థియేటర్స్ లోకి వచ్చారు. కానీ ఆ సినిమా బ్రేక్ ఈవెన్ టార్గెట్ కూడా కంప్లీట్ చేసుకోలేక చతికిలపడింది. ఇప్పుడు భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్రాన్ని సంక్రాంతికి రెడీ చేస్తున్నారు.

రెహమాన్ గొప్ప సంగీతజ్ఞుడే కానీ..! కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. జనవరి 14వ తేదీన రిలీజ్ అవ్వనున్నట్లు తెలుస్తోంది.

ఇప్పుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో ప్రియాంక భవాని శంకర్ ఫిమేల్ లీడ్ రోల్ పోషించనుంది. ఆమె క్రేజ్ కూడా అంతంత మాత్రమే. %దీఎ: వీ రాతీఖంఫ్లుఖ్త్ర ఎ 7 ఐవఏ 2025 6:00-ాావీ ాష్టుతీవ%: టాలీవుడ్ సీనియర్ హీరో, మాస్ మహారాజా రవితేజ గురించి అందరికీ తెలిసిందే. హిట్టు ప్లాపులతో

## పూజా హెగ్డే అందాల విందు..

# ఎంత అందంగా ఉందో..



పూజా హెగ్డే మోడల్ గా కెరియర్ మొదలు పెట్టి.. నాగచైతన్య నటించిన ఒక లైలా కోసం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతో మంచి గుర్తింపు రావడంతో.. ఆమెకు వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. ఇక స్టార్ హీరోల సినిమాల్లో ఆమెకు ఛాన్స్ లు వచ్చాయి. 2016 లో అశుతోష్ గోవారికర్ దర్శకత్వంలో వచ్చిన మొహంజదారో సినిమాతో అటు బాలీవుడ్ లోనూ మెరిసింది. హృతిక్ రోషన్ సరసన ఈ బ్యూటీ నటించి మెప్పించింది.అయితే తాజాగా ఈ భామ తన అందాలతో మతిపోగొడుతుంది. తన పర్ఫెక్ట్ షేపులతో మైండ్ బ్లాక్ చేసేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియా వేదికగా కుర్రకారుకు మరోసారి హాట్ ట్రీట్ ఇచ్చింది. బుట్టబొమ్మ పూజా హెగ్డే టైట్ డ్రెస్ లో మెరిస్తూ... కుర్రకారు గుండెల్లో మంట పుట్టిస్తోంది. శరీరానికి అంటి ఉన్న టైట్ డ్రెస్ లో ఈ బ్యూటీ అందాలను ఆరబోసింది. ఈ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతా వేదికగా పంచుకుంది. ఈ ఫోటో షూట్ లో హాట్ హాట్ పోజులిస్తూ రెచ్చిపోయిందనే చెప్పాలి. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇవి చూసిన నెటిజన్లు హాట్ బాణాలు విసురుతున్నారు. లైక్స్ కామెంట్స్ పెడుతూ... వైరల్ గా చేస్తున్నారు. ఇక ఈ సారి పూజా హెగ్డే ఫోటో షూట్ హాట్ డోస్ పెంచేసిందనే చెప్పాలి. ఎద అందాలను ఆరబోస్తూనే... థైస్ అందాలను చూపిస్తూ రెచ్చగొడుతోంది. పూజా ఎద అందాలు కనిపిస్తుంటే... కుర్రాళ్లు పండగ చేసుకుంటున్నారు. ఇక పూజా హెగ్డే జీ సినిమా అవార్డుల వేడుకలో మెరిసింది. చాలా మంది సెలబ్రిటీలు ఇందులో పాల్గొని సందడి చేయగా.... అందులో బుట్ట బొమ్మ మెరిసింది.ఇలా ట్రెండీ వేర్లో హాట్ ట్రీట్ ఇచ్చింది. పూజా హెగ్డే కెరీర్ పరంగా ఇప్పుడు కాస్త స్లో అయిందనే చెప్పాలి. గతేడాది ఆమె నుంచి నాలుగు సినిమాలు విడుదల కాగా... అందులో నాలుగు బాక్స్ ఆఫీస్ వద్ద ఆడలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ త్రివిక్రమ్ మహేష్ బాబు కాంబినేషన్లో వస్తోన్న 28 సినిమాలో హీరోయిన్గా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 30 శాతం పూర్తి అయింది. మరోవైపు హిందీలో సల్మాన్ ఖాన్ తో కలిసి కిసి కా భాయ్ కిసి కా జాన్ చిత్రంలో నటిస్తుంది.



# మృణాల్ ని పెళ్లి చేసుకుంటానన్న ఫ్యాన్.. ఆమె ఆన్సర్ ఏంటంటే..!

అంతకుముందు ఎన్ని సినిమాలు చేసినా సరే సీతారామం సినిమాతో మృణాల్ ఠాకూర్ కి సూపర్ క్రేజ్ వచ్చింది. అమ్మడు ఆ ఒక్క సినిమాతో సౌత్ లో స్టార్ క్రేజ్ తెచ్చుకుంది. ఇక తెలుగు ఆడియన్స్ అయితే మృణాల్ ని బాగా ఇష్టపడుతున్నారు.

తనకు వచ్చిన ఈ ఫాలోయింగ్ క్రేజ్ చూసి మృణాల్ ఠాకూర్ కూడా బాగా ఎంజాయ్ చేస్తుంది. ఇక తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ కోసం మృణాల్ ఎప్పటికప్పుడు తన అప్డేట్స్ ఇంకా ఫోటో షూట్స్ తో సోషల్ మీడియాలో టచ్ లో ఉంటుంది. లేటెస్ట్ గా మృణాల్ ఠాకూర్ కి పెళ్లి ప్రపోజల్ పెట్టేశాడు ఫ్యాన్.

మిమ్మల్ని పెళ్లి చేసుకోవడానికి నా వైపు నుంచి ఓకే అంటూ అతను కామెంట్ పెట్టాడు. దీనికి రిప్లై గా మృణాల్ మాత్రం నా వైపు నుంచి ఓకే కాదుగా అని పెట్టేసింది. అభిమాని అడిగిన ప్రశ్నకు సరదాగా రెస్పాన్స్ ఇచ్చింది మృణాల్.

సాధారణంగా అయితే ఫ్యాన్స్ ఇలాంటి మెసేజ్ లు ఎన్నో చేస్తుంటారు కానీ దాన్ని ఎవరు పెద్దగా పట్టించుకోరు కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం తన అభిమాని చేసిన పెళ్లి ప్రపోజల్ కి స్వీట్ ఆన్సర్ ఇచ్చింది. సీతారామం సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న ఈ అమ్మడు ఆ క్రేజ్ తో వచ్చిన ప్రతి సినిమా చేయకుండా సెలెక్టెడ్ గా కథలను ఎంపిక చేసుకుంటుంది.

ఈమధ్యనే నాని సినిమాలో హీరోయిన్ గా ఓకే అవగా బాలీవుడ్ లో రెండు సినిమాలు చేస్తుంది. రీసెంట్ గా అక్షయ్ కుమార్ సెల్ఫీ లో నటించింది మృణాల్ ఠాకూర్. తెలుగులో తనకు వచ్చిన ఈ స్పెషల్ ఫాలోయింగ్ ని ఎంజాయ్ చేస్తున్న మృణాల్ ఠాకూర్ ఫోటో షూట్స్ తో అదరగొట్టేస్తుంది. తెలుగులో టాప్ చెయిర్ మీద కన్నేసిన మృణాల్ ఇక్కడ స్టార్ ఛాన్స్ ల కోసం ఎదురుచూస్తుంది. నాని సినిమాతో పాటుగా తెలుగులో మరో స్టార్ సినిమా కూడా చర్చల దశలో ఉందని తెలుస్తుంది.

సీతారామం తో వచ్చిన క్రేజ్ ని క్యాష్ చేసుకోవాలన్న ఆలోచనతో కాకుండా కేవలం తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాలనే చేయాలని ఫిక్స్ అయ్యింది మృణాల్ ఠాకూర్. తెలుగులోనే కాదు కోలీవుడ్ నుంచి అమ్మడికి ఆఫర్లు వస్తున్నాయని టాక్. ఓ పక్క బాలీవుడ్ సినిమాలు చేస్తూ సౌత్ సినిమాల మీద ఫోకస్ చేస్తుంది మృణాల్.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101